


ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా

శుక్రవారం 01-05-2026 పేజీలు : 05

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు నల్లమల్ల విద్యార్థిని



అచ్చంపేట, ఏప్రిల్ 30( విజన్ ఆంధ్ర): నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్ల ప్రాంతం పదర మండల కేంద్రానికి చెందిన తల్లిదండ్రులు ఎద్మ శ్రీను యాదవ్,సరితలకు చెందిన కూతురు ఎద్మ లక్కీయాదవ్ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా అథ్లెటిక్స్ నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ నెల 26 వ తేదీన అచ్చంపేట పట్టణంలోని స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ పోటీలలో లక్కీ యాదవ్ 300 మీటర్ల పరుగపందెంలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన క్రీడాకారిణి మే నెల 17 వ తేదీన మేడ్చల్ జిల్లా,కొల్లూరు లో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొనున్నట్లు తెలిపారు. క్రీడాకారిణి ప్రస్తుతం అమ్రాబాద్ ప్రోగ్రెసివ్ పాఠశాలలో విద్య నభ్యసిస్తుందని అన్నారు. క్రీడాకారిణి గెలుపు పట్ల గ్రామస్తులు,కుటుంబ సభ్యులు,సీనియర్ క్రీడాకారులు,ప్రిన్సిపల్ అంబికా,ఉపాధ్యాయులు,స్థానిక నేతలు హర్షం వ్యక్తం చేశారు.

## అమృత పథకం పనులు త్వరగా పూర్తి చేయాలి

● జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్




వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో ఏప్రిల్ 30:అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలనీ, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ అమృత్ పథకంలో భాగంగా వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ నర్సింగాయపల్లి ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులను మున్సిపల్ కమిషనర్ ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. వనపర్తి పట్టణంలోని నర్సరీని పరిశీలించి అసంతృప్తిని వ్యక్తం చేశారు. వేసవి కాలంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుని మొక్కలు ఎండిపోకుండా సంరక్షించాలని సూచించారు. మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అదనపు వసతుల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



పెబ్బేరు ఏప్రిల్ 30 (విజన్ ఆంధ్ర ): పెబ్బేరు మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయ అదనపు మౌలిక వసతుల నిర్మాణానికి 42 లక్షల పన్నెండు వేలు నాబార్డ్ నిధులు కేటాయించగా ఈ పనులకు ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి జిల్లా విద్యాధికారి గని మండల విద్యాధికారి జయరాములు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యాపకులు కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## ఎల్ఓసి కాఫీలు అందజేసిన ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ ఏప్రిల్ 30 (విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే విజయుడు గురువారం రాజోలి మండల కేంద్రంలోని కొట్టాల వీధికి చెందిన లక్ష్మీప్రసాద్ నాయుడు ఆపరేషన్ కొరకు 5,00,000/– రూపాయల ఎల్ఓసి కాఫీని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇటిక్యాల మండలం ఊదండాపురం గ్రామానికి చెందిన వడ్ల సుభద్రమ్మ గారి ఆపరేషన్ కొరకు 10,00,000/– రూపాయల ఎల్ఓసి కాఫీని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మహబూబ్ నగర్ లో జాబ్ మేళా



నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 30 (విజన్ ఆంధ్ర): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఉమ్మడి జిల్లా స్థాయిలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి . హెచ్.ప్రియాంక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 1వ తేదీన ఉదయం 9:00 గంటలకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మేళాలో నారాయణపేట జిల్లా యువతతో పాటు మహబూబ్నగర్, గద్వాల నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలకు చెందిన అభ్యర్థులు కూడా పాల్గొనవచ్చని తెలిపారు. ప్రభుత్వం 6 మార్చి 2026 నుండి 12 జూన్ 2026 వరకు నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణ ద్వారా గ్రామీణ స్థాయిలో అవగాహన పెంపొందించడం, యువజన మరియు క్రీడా అంశాల అమలును బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నదన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మే 18 నుండి 23 వరకు యువజన మరియు క్రీడలపై అవగాహన కల్పిస్తూ వారోత్సవాలు నిర్వహించబడతాయన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా ఆయా ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు మే 23వ తేదీన నియామక పత్రాలు అందజేయబడతాయన్నారు. అర్హత కలిగిన జిల్లా యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## సెట్విన్ తో మహిళలకు స్వయం ఉపాధి..

● మక్తల్ ను బ్రాండ్ హబ్ గా తీర్చిదిద్దే బాధ్యత నాది..



సెట్విన్ కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి

మక్తల్, ఏప్రిల్ 30 ( విజన్ ఆంధ్ర ):సెట్విన్ తో వేలాది మంది మహిళలకు ఉపాధి కల్పించే దిశగా కృషి చేస్తున్నామని మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం మక్తల్ పట్టణంలోని సెట్విన్ కేంద్రాన్ని మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా సెట్విన్ లో టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్ కంప్యూటర్ ట్రైనింగ్ విభాగాల్లో శిక్షణ పొందుతున్న మహిళలను నేరుగా కలుసుకొని, వారి శిక్షణ తీరుతెన్నులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. సెట్విన్ రాకతో మక్తల్ పట్టణంలోనే మహిళలకు స్వయం ఉపాధి పొందేందుకు మార్గం సుగమయిందని అన్నారు. టైలరింగ్ తో 2 పేజీలో...

## ప్రతి పౌరుడు సమాజ అభివృద్ధికి తోడ్పడలి

● జిల్లా అదనపు కలెక్టర్ వినోద్ కుమార్



పెద్దమందడి విజన్ ఆంధ్ర ఏప్రిల్ 30:ప్రతి పౌరుడు తన హక్కులతో పాటు బాధ్యతలను తెలుసుకొని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వినోద్ కుమార్ విజ్ఞప్తి చేశారు. గురువారం పెద్దమందడి మండల పరిధిలో పర్యటించిన అదనపు కలెక్టర్, జగత్పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన పౌర హక్కుల దినం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన ప్రజలకు పౌర హక్కుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ కీలక సూచనలు చేశారు. ఆయన మణిగిల్ల, చిన్నమందడి, వెల్టూర్, పెద్దమందడి గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కేంద్రాల్లో ధాన్యం నిర్వహణపై ఆరా తీసి, రిజిస్టర్లు పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా మరియు వేగవంతంగా నిర్వహించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కేంద్రాల ఇన్‌చార్జ్‌లకు ఆదేశించారు. రైతుల నుంచి ధాన్యం స్వీకరణలో నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిందిగా సూచించారు.

### పెట్రోల్ బంక్ ల పరిశీలన

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ క్షేత్ర స్థాయిలో ఇంధన సరఫరా పరిస్థితులను సమీక్షించారు. కొత్తకోట, వెల్టూరు ప్రాంతాల్లోని పెట్రోల్ బంకులను ఆయన తనిఖీ చేశారు. పెట్రోల్ బంకుల్లో నిల్వలు, సరఫరా విధానం, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇంధన సరఫరా నిరంతరం కొనసాగాలని డీలర్లకు సూచించారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, పారదర్శకంగా ఇంధన విక్రయాలు నిర్వహించాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని డీలర్లకు కీలక సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ వెంట డి సి ఎస్ ఓ కాశీ విశ్వనాథ్, తహసీల్దార్ పాండు నాయక్, ఎంపీడీవో పరిణత, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టుల బస్సు పాస్ మే 30 వరకు పొడగింపు

వనపర్తి రూరల్,(విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 30:వర్కింగ్ జర్నలిస్టుల బస్ పాస్ గడువు ఏప్రిల్, 30 నాటికి ముగుస్తున్నందున అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియ కొనసాగుతున్నందున ప్రస్తుత బస్ పాస్ చూపించి మే 31, 2026 వరకు ఒక నెల గడువుతో కొత్త బస్ పాస్ తీసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందనీ . వర్కింగ్ జర్నలిస్టులు అక్రిడేషన్ స్టిక్కర్ తో సంబంధం లేకుండా ప్రస్తుత బస్ పాస్ చూపించి కొత్త బస్ పాస్ తీసుకోగలరని ఒక ప్రకటనలో సమాచార పౌర సంబంధాల అధికారి తెలిపారు.

## స్నేహ సమ్మర్ ప్రోగ్రామ్స్ విజయవంతం చేయాలి

● అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో ఏప్రిల్ 30:బాలికల సాధికారత, ఆరోగ్యం, విద్య, భద్రత, ఆర్థిక నిర్వహణ అంశాలపై అవగాహన కల్పించేలా 'స్నేహ సమ్మర్ ప్రోగ్రామ్స్'ను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్ ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ తన చాంబర్లో మే 2వ తేదీ నుండి జూన్ 11వ తేదీ వరకు నిర్వహించనున్న కిషోర బాలికల (ఆడోల్సెంట్ బాలికలు) 'స్నేహ సమ్మర్ క్యాంప్స్' కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, 'స్నేహ సమ్మర్ క్యాంపు ప్రోగ్రామ్స్'ను షెడ్యూల్ ప్రకారం సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. బాలికల సాధికారత, ఆరోగ్యం, విద్య, భద్రత, ఆర్థిక నిర్వహణ వంటి అంశాలపై అవగాహన కల్పించేలా ప్రతి కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు.బాల్య వివాహాల నివారణ, అనీమియా నివారణ, సైబర్ భద్రత, విద్యా కొనసాగింపు, కెరీర్ మార్గదర్శకత్వం వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలను గ్రామ స్థాయిలో విస్తృతంగా చేపట్టాలని పేర్కొన్నారు.సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి, అన్ని కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి తేదీకి అనుగుణంగా బాధ్యతలు తీసుకుని, లక్ష్యిత ఫలితాలు సాధించాలన్నారు.సమావేశంలో డిఆర్డిఓ ఉమాదేవి, డి డబ్ల్యూ ఓ సుధారాణి, డిఎంహెచ్ఓ సాయినాథ్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది లేకుండా వరి ధాన్యం కొనుగోలు



చారకొండ,ఏప్రిల్ 30(విజన్ ఆంధ్ర):మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద గురువారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు, నాయకులతో కలిసి పీఏసీఎస్ సీఈవో వెంకటయ్య ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం గ్రేడ్ ఏ రకానికి క్వింటాలు రూ.2,383,సాధారణ రకానికి రూ.2,363 కనీస మద్దతు ధర ఇవ్వడం జరుగుతుందని అన్నారు.రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రమాణాలకు అణుగుణంగా తప్పనిసరిగా అరబెట్టి చెత్త,తాలు,మట్టిపెడ్డలు,రాళ్లు లేకుండా శుభ్రపరిచి 17 శాతంలోపు తేమ ఉండేటట్లుగా చేసి కొనుగోలు కేంద్రానికి తీసుక రావాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన నాన్న ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని నేరుగా కొనుగోలు కేంద్రానికి తీసుకరావాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ జెల్ల గురువయ్యగౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకటయ్యగౌడ్,ఏఈవో వంశీ,డీసీసీ ప్రధాన కార్యదర్శి జమ్మికింది బాల్ రాంగౌడ్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జేసీబీ వెంకటయ్యగౌడ్,మాజీ పీఏసీఎస్ డైరక్టర్ జగన్మోహన్,ఎన్ఎస్ యూఐ మండల అధ్యక్షుడు గోరటి శివ,నాయకులు కుకుడాల శ్రీనివాసులు, కందికంటి కిరణ్ గౌడ్, మహేందర్,సత్తార్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్లలో మే 2న 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' నియోజకవర్గ స్థాయి సమావేశం



జడ్చర్ల, ఏప్రిల్ 30(విజన్ ఆంధ్ర): ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని తేది 02-05-2026 శనివారం ఉదయం 10-00 గంటలకు జడ్చర్ల చంద్ర గార్డెన్, లో నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, మండలలా మహిళా సమైక్య సంఘం సభ్యులు, స్వచ్ఛంద సేవా సంఘ సభ్యులు, మండల స్థాయి అధికారులు, కార్యదర్శులు, హాజరుకావాలని ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలైన రైతు భరోసా, మహాలక్ష్మి గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి, సన్నవడ్లకు బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి ూూ+ బ్యాంకు లింకేజీ వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డులు, జిల్లా మండల సాధారణ నిధుల నుంచి చేపట్టిన పనుల పురోగతిపై సమీక్షించనున్నారు. భవిష్యత్తులో చేపట్టబోయే కొత్త పథకాలు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా, అల్పాహార పథకం – ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకరోజు విడిచి ఒకరోజు రాగి జావా వేడి పాలు అందించడం, మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఇంటర్మీడియట్ విద్యార్థులకు విస్తరించడం, ఇంటర్మీడియట్ స్థాయి దివ్యాంగ విద్యార్థులకు మోటారు వాహనాలు, పంటల వైవిధ్యీకరణ, సహజ సేంద్రియ వ్యవసాయం వంటి అంశాలపై చర్చించనున్నారు. ప్రభుత్వ పథకాల అమలు తీరు, లబ్ధిదారులకు చేరుతున్న ఫలాలు, రానున్న రోజుల్లో ప్రవేశపెట్టబోయే కార్యక్రమాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నారు. అందరూ సకాలంలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో జయరాం నాయక్ కోరారు.

## ఎస్సీ హోదా దుర్వినియోగంపై కలెక్టర్‌కు వినతి

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 30 (విజన్‌ఆంధ్ర): మహబూబ్ నగర్ జిల్లాలో క్రైస్తవ మతంలోకి మారిన ప్పటికీ ఎస్సీ హోదాను కొనసాగిస్తూ ప్రభుత్వ ప్రయోజనాలను పొందుతున్న వారిపై కఠిన చర్యలు



ీసుకోవాలని కోరుతూ ిజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా ాయకులు జిల్లా కలెక్టర్‌కు ి న తి ప (త ం మర్పించారు.బీజేపీ రాష్ట్ర స్సీ మోర్చా కార్యవర్గ భ్యుడు కొంగలి శ్రీకాంత్, ీనియర్ నాయకుడు యడ్ల కృష్ణ మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిబంధనలు మరియు సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా కొందరు వ్యక్తులు ఎస్సీ సర్టిఫికేట్లను అక్రమంగా వినియోగిస్తున్నారని ఆరోపించారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 మరియు 1950 షెడ్యూల్డ్ కాస్ట్ ఆర్డర్ ప్రకారం ఎస్సీ హోదా హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు మాత్రమే పరిమితమని, అయినప్పటికీ మత మార్పిడి అయిన కొందరు వ్యక్తులు ఎస్సీ సర్టిఫికేట్లు పొందుతూ ప్రభుత్వ పథకాలు, రిజర్వేషన్ల లబ్ధి పొందుతున్నారని తెలిపారు. దీని వల్ల అర్హులైన ఎస్సీ వర్గాలకు అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో, జిల్లాలో అక్రమంగా ఎస్సీ సర్టిఫికేట్లు పొందిన వారిపై సమగ్ర విచారణ జరిపించాలని, మత మార్పిడి తర్వాత కూడా ఎస్సీ హోదాను ఉపయోగిస్తున్న వారి వివరాలు సేకరించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే తప్పుడు ధృవీకరణ పత్రాలు సమర్పించిన వారిపై చట్టపరమైన చర్యలు ప్రారంభించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన మార్గదర్శకాలు అమలు చేయాలని కోరారు.తహశీల్దార్లు మరియు రెవెన్యూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని, అర్హులైన ఎస్సీ వర్గాలకు న్యాయం జరిగేలా జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్టమీది నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ వెంకట్రాములు, శ్రీరాములు, బూత్పూర్ టౌన్ ఎస్సీ ప్రెసిడెంట్ రాములు, ఎంకటయ్య, హనుమంతు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

1 పేజీ తరువాయి

## సెట్విన్ తో మహిళలకు స్వయం ఉపాధి..

పాటు అన్ని విభాగాల్లోని మహిళలకు రాబోయే రోజుల్లో హైదరాబాద్ నుంచి పెద్ద పెద్ద కంపెనీలను తీసుకువచ్చి, వారికి నేరుగా ఉపాధిని మక్తల్ లోనే అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. అమరచింతలో ప్రత్యేకంగా షెడ్యూల్ నిర్మించి హైదరాబాద్ నుంచి కంపెనీల ద్వారా మహిళలకు ఉపాధి అందిస్తున్నామని తెలిపారు. మక్తల్ లో సైతం పెద్దపెద్ద షెడ్లు నిర్మించి మహిళలకు ఉపాధి అందిస్తామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని విద్యార్థులకు యూనిఫామ్ లను కుట్టే ఉపాధిని సెట్విన్ లో శిక్షణ పొందే వారికి అందించి, వారికి భరోసా కల్పిస్తామన్నారు. మక్తల్ ను రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సెట్విన్ లో అన్ని ప్రాంతాల నుంచి ఆర్డర్లు తీసుకొని వచ్చి ఇక్కడి మహిళలు స్వయం ఉపాధి పొందే లాగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రతి ఒక్కరూ నాణ్యమైన శిక్షణ పొంది ఆయా విభాగాల్లో నిష్ణాతులుగా తయారు కావాలని సూచించారు. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరికి సెట్విన్ ప్రతినిధులు శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో సెట్విన్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ విజయ్ కుమార్, టైలరింగ్ ట్రైనర్ ఫర్జానా, బ్యూటీషియన్ ట్రైనర్ స్వప్న, మగ్గం వర్క్ జర్దోసి ట్రైనర్ వీరమ్మ, కంప్యూటర్ ట్రైనింగ్ ట్రైనర్ తిమ్మప్ప, సిబ్బంది ప్రవీణ్, నాయకులు బాలకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్ శ్రీవిద్య నీల గౌడ్, కో ఆప్షన్ మెంబర్ శంషుద్దీన్, వార్డు కౌన్సిలర్లు, మార్కెట్ డైరెక్టర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాళ్ల ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



పెబ్బేరు, ఏప్రిల్ 30 (విజన్ ఆంధ్ర )పెబ్బేరు మండలం శాఖపూర్ గ్రామం లో గురువారం బొడ్రాళ్ల ప్రతిష్ట మహోత్సవంలో ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి పాల్గొన్నారు.గ్రామదేవత విగ్రహాలు,బొడ్రాళ్ల ప్రతిష్టమహోత్సవంలో నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం అంగరంగ వైభవంగా చేపట్టారు.అలాగే కంచిరావు పల్లి గ్రామ శివారులో ఉన్న రాధాకృష్ణ ఇండస్ట్రీస్‌ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పెబ్బేరు మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రంజిత్ కుమార్, మండలం సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి,ఈర్లదిన్నె సర్పంచ్ బాలరాజు, సత్యా నారాయణ రెడ్డి, నాయకులు రవీందర్, బాలరాజు యాదవ్, మాజీ సర్పంచ్ రవీందర్ నాయుడు, వేణు, ప్రభాకర్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్య చరిత్రలో అభ్యుదయ నినాదం శ్రీ శ్రీ



ఖిల్లా ఘనపురం (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 30:తెలుగు సాహిత్య చరిత్రలో అభ్యుదయ నినాదం మహాకవి శ్రీ శ్రీ ని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. గురువారం సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో మహాకవి శ్రీశ్రీ జయంతిని స్థానిక రేడియంట్ హై స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. శంకర్ గౌడ్ మాట్లాడుతూ శ్రీ శ్రీ ప్రాంతాలకు అతీతంగా తెలుగు కవులకు సాహిత్యాభిమానులకు అభిమానపాత్రుడయ్యాడని అన్నారు. ఆయన కవిత్వం ఎంతో మందిని ప్రభావితం చేసిందని ఆయన అనుసరించిన అభ్యుదయ కవితా మార్గంలో ఎన్నో రచనలు వెలువడ్డాయనీ వివరించారు.శ్రీశ్రీ సాహిత్య విలువలతో కూడిన సినిమా పాటలను కూడా రచించాడని ఆయన తెలుగు కవితా వైతాళికుడని శంకర్ గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కళావేదిక ప్రతినిధులు,కవులు కందూరు నారాయణ రెడ్డి,బైరోజు చంద్ర శేఖర్,గాయకుడు ఎం. ఎ సత్తారు, బండారు శ్రీనివాస్,దేశి రాములు యాదవ్,బుచ్చిబాబు,భాస్కర్,ఉప్పరి తిరుమలేశు , స్టీఫెన్, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ


♦తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్



నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 30 (విజన్ ఆంధ్ర) తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మీది ప్రజల అభివృద్ధి కొరకు ప్రభుత్వం పని చేస్తున్నదని తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబైదుల్లా కొత్వాల్ అన్నారు. గురువారం ఆయన నారాయణపేటలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. నారాయణపేట అసెంబ్లీ నియోజకవర్గంలో 550 కుట్టు మిషన్లు అర్హులైన మహిళలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉబైదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తోందన్నారు. గత రెండేళ్లకు పైగా కాలంలో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించామని, రాబోయే మూడు సంవత్సరాల్లో మరిన్ని పథకాలు అమలు చేస్తామని తెలిపారు. పేద ముస్లిం మహిళల అభివృద్ధి కోసం కార్పొరేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్లు అందజేస్తున్నామని తెలిపారు. ఇంకా మిషన్లు అందని మహిళలకు కూడా త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ కింద 18 కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో టీఎంఆర్ఈఎస్ పాఠశాలలు విజయవంతంగా నడుస్తున్నాయని, ఇంటర్మీడియట్ మరియు ఎస్ఎస్సీ ఫలితాల్లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారని అభినందించారు. తమ పిల్లల మంచి భవిష్యత్తు కోసం టీఎంఆర్ఈఎస్ పాఠశాలలు, కళాశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్ తరఫున విధవ మహిళలు, విడాకులు పొందిన మహిళల కోసం కూడా పథకాలు ప్రారంభించామని, వాటిని వినియోగించుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు. తుర్కా కోష ద్వారా రూ. 12 కోట్లతో జనరేటర్లు పంపిణీ చేస్తామని తెలిపారు. రేపు ఈ స్కూటర్ ద్వారా 3180 ఇస్తున్నామని, 500 మందికి విదేశీ విద్య కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి , మైనారిటీ అధికారి రషీద్, మైనార్టీ డిస్టిక్ ప్రెసిడెంట్ మైముద్ ఖురేషి, మహమ్మద్ గౌస్, సీనియర్ నాయకులు, ఖజా సాబ్, దామరగిద్ద మండల అధ్యక్షులు మమ్మద్ ఖాజా, మరికల్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, నారాయణపేట మండల అధ్యక్షులు అధ్యక్షులు కుతుబుద్దీన్, దామరగిద్ద మండల అధ్యక్షులు అబ్దుల్ ఖదీర్, ధన్వాడ మండల అధ్యక్షులు సర్ఫరాజ్ అన్సారి, మాధవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అయిజ మున్సిపాలిటీకి కమిషనర్‌గా చంద్రశేఖర్ నియామకం

అయిజ ఏప్రిల్ 30 (వుదయం ప్రతినిధి):జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీకి నూతన కమిషనర్ గా పి. చంద్రశేఖర్ నియమితులయ్యారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. పరిపాలనలో అనుభవం కలిగిన ఆయన నియామకంతో మున్సిపాలిటీ అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించే అవకాశం ఉందని అయిజ పట్టణ ప్రజలు భావిస్తున్నారు.



# విద్యార్థులను సన్మానించిన డీఈఓ



చారకొండ,ఏప్రిల్ 30(విజన్ ఆంధ్ర):పదోవ తరగతి ఫలితాల్లో మండల కేంద్రంలోని విశ్వశాంతి ఉన్నత పాఠశాల ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు వైష్ణవి(568), విజ్ఞశ్రీ (565), సమంత (561) మార్కులు సాధించారు.గురువారం జిల్లా కేంద్రంలో డీఈవో రమేశ్ కుమార్ విద్యార్థులను శాలువలతో సన్మానించి, అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ వల్లభనేని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యకై అమెరికా యూనివర్సిటీకి ఎంపికైన ప్రసన్న




అలంపూర్ ఏప్రిల్ 30 (విజన్ ఆంధ్ర): గద్వాల జిల్లాలో ఐజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సంధ్య పోగు ప్రకాశం కూతురు సంధ్యపోగు ప్రసన్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రస్తుతం చదువుతుంది. ఈ విద్యా సంవత్సరం యు.ఎస్ అమెరికాలో ఆంత్రోపాలజీ లో పిహెచ్డి సీటు వచ్చింది. ఈ విషయాన్ని తెలుసుకున్న అల్లంపూర్ మాజీ శాసనసభ్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ ప్రసన్నకు శాలువా తో సత్కరించడం జరిగినది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున పై చదువులకు కావలసిన సహాయాన్ని తప్పక అందించడానికి కృషి చేస్తానని, నా గ్రామ వాసిగా ఇంతటి స్థాయికి ఎదిగి పేరు ప్రఖ్యాతలు తెచ్చినందుకుగాను నా వ్యక్తిగతంగా ప్రసన్న కు చేయూతనందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, జిల్లా నాయకులు, తాలూకా నాయకులు, మండల నాయకులు,ప్రసన్నకు అభినందనలు తెలియజేశారు.

# కరాటే మార్షల్ ఆర్ట్స్ తో ఆత్మవిశ్వాసం పెంపు

- జీకే మాస్టర్ షోటోకాన్ ఆలిండియా చీఫ్ జి.క్రిష్ణయ్య
- విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు




మహబూబ్ నగర్ అర్బన్ ఏప్రిల్ 30 (విజన్ ఆంధ్ర): కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని జీకే మాస్టర్ షోటోకాన్ కరాటే డూ ఆల్ ఇండియా చీఫ్ జి.క్రిష్ణయ్య అన్నారు. జిల్లా కేంద్రం గణేష్ నగర్ కాలనీలోని శ్రీ ప్రతిభ హై స్కూల్ ఆవరణలో గురువారం జీకే మాస్టర్ షోటోకాన్ కరాటే డూ ఇండియా సీనియర్ కరాటే మాస్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. బెల్టు గ్రేడింగ్ పరీక్షల అనంతరం జి.క్రిష్ణయ్య మాట్లాడుతూ కరాటే మార్షల్ ఆర్ట్స్ శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు చదువులో కూడా ముందుంటారని అన్నారు. తమ షోటోకాన్ ఆధ్వర్యంలో విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయి కరాటే పోటీల్లో పతకాలు సాధిస్తున్నట్లు తెలిపారు, శ్రీ ప్రతిభ పాఠశాల కరస్పాండెంట్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు కరాటే మార్షల్ ఆర్ట్స్ లో ప్రతిభ చాటాలని కోరారు. అలాగే ప్రిన్సిపాల్ హారిక మాట్లాడుతూ ఆత్మరక్షణ కోసం బాలికలు కరాటే శిక్షణ తీసుకోవాలని సూచించారు. కరాటే మాస్టర్ ప్రసాద్ మాట్లాడుతూ కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలో విద్యార్థులు ప్రతిభ చాటినట్లు తెలిపారు. బెల్టు గ్రేడింగ్ పరీక్షలో 15 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. దీనిలో ముగ్గురు విద్యార్థులు డబుల్ ప్రమోషన్ కేదార్, అనిరుద్, కార్తిక్ ఆరెంజ్ బెల్ట్ లు సాధించగా, వామిక, విశ్వాని, మోక్షిత, ఆధ్యాశ్రీ, అర్జున్, శ్రీతేజ్, అజిత్, హరిత, వికాన్షి, శ్రీ ఆధ్య, శ్రీవల్లి ఎల్లో బెల్టులు, వినయ్ బ్లూ బెల్ట్ సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీ ప్రతిభ పాఠశాల కరస్పాండెంట్ ఆనంద్ రెడ్డి, ప్రిన్సిపాల్ హారిక, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫస్ట్ ఇయర్ లో అడ్మిషన్లు ప్రారంభం ఎన్టీఆర్ లో దోస్త్ ద్వారా డిగ్రీ




మహబూబ్ నగర్ అర్బన్ ఏప్రిల్ 30 విజన్ ఆంధ్ర: మహబూబ్నగర్ టౌన్ ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలో 2026–27 విద్యాసంస్థరానికి ఎన్.ఈ.పి 2020లో భాగంగా వృత్తి విద్య సాధారణ విద్యను మిళితము చేయడంలో ఉన్నత విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు మన కళాశాలలో డిగ్రీ మూడేళ్ల చదువు విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇచ్చే విధంగా మారుతున్న అవసరాలకు అనుగుణంగా ఉపాధినిచ్చే ఎంబెడెడ్ డిగ్రీ కోర్సులైన బి.కాం (ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్) బి.ఎస్సీ (హెల్త్ కేర్ సైన్స్) వంటి నైపుణ్య కోర్సులు ఉంటాయని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. వి. రాజేంద్రప్రసాద్ తెలుపుతూ ఈ కోర్సులను ప్రవేశపెట్టడంలో గల ముఖ్య ఉద్దేశ్యము డిగ్రీ చదువుకునే సమయంలోనే పరిశ్రమ అనుభవాన్ని అందించడంతోపాటు వారి ఉపాధి అవకాశాలను పెంపొందించడం ముఖ్య ఉద్దేశమని, రెండు సంవత్సరాలు కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి మూడవ సంవత్సరం ఇండస్ట్రీలో అప్రెంటిషిప్ చేస్తూ స్టైఫండ్ పొందవచ్చు . కళాశాలలో నైపుణ్యాభివృద్ధి అవకాశాలు పెంచే విధంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కెరీర్ గైడెన్ ప్రారంభించారు.

## ఉపాధిహామీ పనులను కూలీలు వినియోగించుకోవాలి



చారకొండ,ఏప్రిల్ 30(విజన్ ఆంధ్ర) జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో లక్ష్మయ్య అన్నారు. గురువారం మండలంలోని జూపల్లి,తిమ్మాయిపల్లి, తుర్కలపల్లి,సారంబండతండాలో లేవలింగ్ పనులను పరిశీలించి ఉపాది కూలీలతో మాట్లాడారు. ఉపాధి కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వసతులు కల్పించాలని సిబ్బందికి సూచించారు. కూలీలు తమ ముఖ నిర్ధారణతో పాటు హజరు పట్టిక,పని కొలతలను కచ్చితంగా పాటించాలని అన్నారు.కూలీల సంఖ్యను మరింత పెంచాలని అన్నారు.ఎండలు పెరుగుతున్నందున పని ప్రదేశంలో నీడ,తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు తీసుకొంటామని అన్నారు.కార్యక్రమంలో టీఏ యాదయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే



గద్వాల ఏప్రిల్ 30 (విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ సాధించిన నోబుల్ హై స్కూల్ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల హర్షవర్ధన్ 583 అక్షిత 579, నిశాంత్ 578, రోహిత్ 577, నిశాంత్ గౌడ్ 572, నందు 571, మంజుల 569, లలిత్య రెడ్డి 565, రవి 563, పవన్ 563, విద్యార్థులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అదేవిదంగా పదో తరగతి ఫలితాలలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి అభినందించి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్వ హనుమంతు నాయకులు గట్టు తిమ్మప్ప, గడ్డం కృష్ణ రెడ్డి, శ్రీధర్ గౌడ్, విజయ్ కుమార్, నోబుల్ హై స్కూల్ ప్రిన్సిపల్ విజయ లక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ శ్రీదేవి ఉపాధ్యాయులు తిరుపతన్న, పరుశురాం యాదవ్, సురేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు ఉద్యోగం వృత్తి కాదు సేవా తపన

### – అదనపు ఎస్పీ

● సేవే లక్ష్యం క్రమశిక్షణే ఆయుధం సాజద్ అలీ పోలీసు జీవితం ఆదర్శం



వనపర్తి,విజన్ ఆంధ్ర బ్యూరో ఏప్రిల్ 30:పోలీసు ఉద్యోగం కేవలం వృత్తి కాదు... అది త్యాగం, క్రమశిక్షణ, ప్రజాసేవల సమ్మేళనం. ఆ విలువలను తన 36 సంవత్సరాల సేవలో ప్రతిఫలింపజేసిన ఏఎస్సై సాజద్ అలీ గారు ప్రతి పోలీసు అధికారికి ఆదర్శమని వనపర్తి జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి అన్నారు. గురువారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసుశాఖలో 36 సంవత్సరాలపాటు కానిస్టేబుల్‌గా సేవలు ప్రారంభించి ఏఎస్సై హోదా వరకు ఎదిగి విశిష్టంగా విధులు నిర్వర్తించి పదవి విరమణ పొందుతున్న వనపర్తి రూరల్ పోలీస్టేషన్ ఏఎస్సై, సాజద్ అలీ ని వనపర్తి జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి ) ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించి పదవీ విరమణ పొందిన సాజద్ అలీ వారి సతీమణిని పూలమాల శాలువాలతో సత్కరించి,జ్ఞాపికను అందజేశారు. ఏ ఆర్ అదనపు ఎస్పీ మాట్లాడుతూ సాజద్ అలీ (1990) సంవత్సరంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పోలీసుశాఖలో కానిస్టేబుల్‌గా నియామకమై, పోలీసుశాఖలో 36 సంవత్సరాలు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో ధైర్యసాహసాలతో విధులు నిర్వహించి, సమర్థవంతంగా సేవలందిస్తూ సర్వీస్ మొత్తంలో ఏ చిన్న రిమార్క్ లేకుండా అంచెలంచెలుగా పదోన్నతులు పొందుతూ అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్‌గా ఎదగడం వారి కృషికి నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో వనపర్తి డిసిఆర్బి డీఎస్పీ, బాలాజీనాయక్, జిల్లా పోలీసు కార్యాలయం ఏ ఓ, సునంద, వనపర్తి సీఐ, రత్నం,రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్,వనపర్తి రూరల్ ఎస్సై, హృషికేష్ రెడ్డి, పదవీ విరమణ పొందిన సాజద్ అలీ కుటుంబ సభ్యులు, పోలీసు కార్యాలయం పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆరోగ్య నియమాలు పాటించి గుండె ను కాపాడుకోండి



అయిజ ఏప్రిల్ 30 (విజన్ ఆంధ్ర):జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మునిసిపల్ కేంద్రం లో ఆదిత్య హాస్పిటల్ డాక్టర్. శ్రీనివాస్, డాక్టర్. రాఘవేంద్ర చెరుకు ప్రముఖ గుండె వైద్య నిపుణులు ఏర్పాటు చేసిన ఉచిత గుండె పరీక్ష కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్. రామచంద్రారెడ్డి హాజరై మాట్లాడుతూప్రస్తుత తరుణం లో వయసు నిమిత్తం లేకుండా గుండె జబ్బు కు గురి అవుతున్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు ఆరోగ్య నియమాలు పాటించాలి అని, తక్కువ కొవ్వు ఉన్న ఆహారం తీసుకోవాలి అని, నిత్యం వ్యాయామం చేయాలని అన్నారు.చెడు వ్యాసనాలకు దూరం గా ఉండాలని ఏటా గుండె కు సంబందించిన పరీక్షలు చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో సంబందించిన డాక్టర్స్, పట్టణ బీజేపీ అధ్యక్షులు తెలుగు నర్సింహా, నాయకులు కంపాటి భగత్ రెడ్డి, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాలుగోన్నారు.

## నేడు మేడే దినోత్సవం ఏర్పాట్లు పూర్తి

అచ్చంపేట ఏప్రిల్ 30(విజన్ ఆంధ్ర)ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప 18 గంటల పని దినాన్ని వద్దని విరోచితమైన పోరాటాలు చేసి పాలకుల మెడలు వచ్చి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్న రోజు మేడే స్థిరంగా పిలువబడుతుంది ఈ మేడే ఉత్సవాలను అచ్చంపేట నియోజకవర్గంలోని నల్లమల్ల ప్రాంతంలో గ్రామ గ్రామాన మేడ ఉత్సవాలు నిర్వహించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఊరు వాడ పల్లె పట్నం చేను చిలకల్లో వాగు వంకల్లో చిన్నారి బాలబాలికలతో మొదలుకొని పండు ముసలవ్వల వరకు విద్యార్థి మేధావులు కవులు కళాకారులు జర్నలిస్టులు ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు ఈ మేడే ఉత్సవాలలో పాల్గొని జయప్రదం చేయగలరని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అచ్చంపేట నియోజకవర్గ కార్యదర్శి పేర్మల గోపాల్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా మేడే శుభాకాంక్షలు తెలియజేశారు

## తెలంగాణ పర్యాటక ప్రదేశాల్లోనే సోమశిల ను సరికొత్తగా తీర్చిదిద్దాలి

### – నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



కొల్లాపూర్, ఏప్రిల్ 30 :(విజన్ ఆంధ్ర): నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన సోమశిలను స్వయంగా సందర్శించి అక్కడ కొనసాగుతున్న పర్యాటక అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సోమశిలలో అమలవుతున్న ఎకో టూరిజం ప్రాజెక్టులు, హేలీ టూరిజం, పర్యాటకులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అలాగే 167కే జాతీయ రహదారిపై నిర్మాణంలో ఉన్న ఐకానిక్ కేబుల్ వంతెన పురోగతిపై సంబంధిత శాఖ అధికారులతో ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సోమశిల వంటి ప్రకృతి సోయగాలు కలిగిన ప్రాంతాలను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి పర్యాటకులకు మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దితే అవి రాష్ట్రానికి ప్రముఖ టూరిజం హబ్‌లుగా ఎదిగే అవకాశముందని తెలిపారు. నల్లమల కొండలు, కృష్ణమ్మ పరవళ్లు, శ్రీశైలం బ్యాక్‌వాటర్స్, అడవుల పచ్చదనం వంటి సహజ సౌందర్యాన్ని పర్యాటకులు ఆస్వాదించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు .రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని, ఎకో టూరిజం అభివృద్ధి ద్వారా ప్రకృతి సంపదను కాపాడుతూ పర్యాటకులను ఆకర్షించే అవకాశం ఉందన్నారు. 167కే జాతీయ రహదారిలో భాగంగా నిర్మిస్తున్న ఈ వంతెన పూర్తయితే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య రవాణా అనుసంధానం మరింత మెరుగుపడటమే కాకుండా, సోమశిల ప్రత్యేక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేసి నాగర్‌కర్నూల్ జిల్లాను రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్ జిల్లా టూరిజం అధికారి నరసింహ, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల నిజాయితీ

వనపర్తి రూరల్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 30:ఆర్టీసీ బస్సులో ఫోన్ మరిచిపోయి



వెళ్లిన ప్రయాణికురాలికి (ఉద్యోగికి )తిరిగి అప్పగించి ఆర్టీసీ సిబ్బంది నిజాయితీ చాటుకున్నారు. వివరాలు ఇలా.. గురువారం ఉదయం వనపర్తి నుంచి గద్వాల్ వెళ్తున్న బస్సులో వనపర్తి మెడికల్ కళాశాలలో పని చేస్తున్న ఉద్యోగి ప్రయాణించారు. అయితే వనపర్తి బస్టాండ్ నుంచి బయలు దేరిన ఉద్యోగి మర్రికుంట వద్ద ఫోన్ మరిచి బస్ దిగిపోయారు.వెంటనే ఆమె వనపర్తి రూరల్ ఎస్ఐ. రిషి కేశ్ ని సంప్రదించారు.ఎస్ఐ ఫోన్ లొకేషన్ ద్వారా బస్సు కండక్టర్ చిన్నమ్మ ను ఫోన్ ద్వారా సంప్రదించగా, ఫోన్ బస్సులో తన వద్దే ఫోన్ ఉందని చెప్పారు.గద్వాల్ నుంచి వనపర్తి బస్టాండ్ కు మధ్యాహ్నం చేరుకున్న తర్వాత బస్సు కండక్టర్ చిన్నమ్మ వనపర్తి బస్టాండ్ కంట్రోలర్.గంధం జాన్ రాజ్ సమక్షంలో సదరు ఉద్యోగికి ఫోన్ అప్పగించారు. విధి నిర్వహణలో ఉ ండి ఫోన్ భద్ర పర్చిన కండక్టర్. చిన్నమ్మను ప్రత్యేకంగా అభినందించారు.బస్సులో మరిచిపోయిన ఫోన్ నిజాయితీగా అప్పగించిన కండక్టర్. చిన్నమ్మ కు సదరు ఉద్యోగి కృతజ్ఞతలు తెలిపారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

నారాయణపేట ప్రతినిధి 30 (విజన్ ఆంధ్ర):నారాయణపేట జిల్లాలోని ఆయా మండలాలలో ప్రతి నెల చివరి తేదీన పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే)



నిర్వహించడం జరుగుతున్నదని పోలీసు మరియు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసు, రెవెన్యూ శాఖల అధికారులు గ్రామాలను సందర్శించి ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పిస్తున్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గతంలో ఉన్న కుల వివక్షత ప్రస్తుతం కొంత తగ్గినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఇంకా కనిపిస్తున్న అసమానతలు, అంటరానితనం పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. కుల వివక్ష నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి సమాజంలో సమానత్వం పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అలాగే, సమాజంలో శాంతి, ఐకమత్యం నెలకొల్పేందుకు కుల, మత భేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యానేరం

నారాయణపేట ఏప్రిల్ 30 (విజన్ ఆంధ్ర):నారాయణపేట జిల్లా కేంద్రంలోని



మహిళా అభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భరోసా సెంటర్ బృందం సహకారంతో ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో లింగ వివక్షత నిర్మూలన, బాల్య వివాహాల నివారణ, మహిళలు , బాలికల భద్రత, సోషల్ మీడియాలో వేధింపులు, సైబర్ నేరాల నివారణ, రోడ్డు భద్రతా నియమాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల బాలికల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందని, వారి విద్యాభ్యాసం ఆగిపోవడంతో భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని తెలిపారు.మహిళలు మరియు బాలికలు అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100, 112 వంటి హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భరోసా సెంటర్ ఎస్సై శిరీష, ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య, భరోసా టీం సభ్యులు రాధిక, శారద, ప్రమీల, నాగలక్ష్మి, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## మే 11న విద్యా శాఖ వారోత్సవాలు:

### జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో ఏప్రిల్ 30:హౌప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా మే 11వ తేదీ నుంచి నిర్వహించనున్న విద్యా శాఖ వారోత్సవాలను పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేసేలా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్ ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యాశాఖ వారోత్సవాలపై గురువారం హైదరాబాదు నుండి విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా అన్ని జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని తో కలిసి హాజరయ్యారు. కార్యదర్శి మాట్లాడుతూ విద్యార్థుల కోసం సమ్మర్ క్యాంప్‌ల నిర్వహణతో పాటు, వచ్చే విద్యా సంవత్సరం ప్రవేశాల కోసం 'బడి బాట' కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా సర్పంచులు, వార్డు మెంబర్లు, కౌన్సిలర్లు అందరికీ నియోజకవర్గస్థాయిలో విద్యాశాఖ చేపడుతున్న కార్యక్రమాలపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించే అవగాహన కల్పించాలన్నారు.సమావేశంలో విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల టాపర్ తో గ్రామం లో ఊరేగింపు

పెబ్బేరు, ఏప్రిల్ 30( విజన్ ఆంధ్ర):2025– 26 విద్యా పబ్లిక్ పరీక్షల్లో పెబ్బేరు



మండలం లోని రంగాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థి తెలుగు భీమేష్ 544 లతో మండల్ టాపర్ గా నిలిచాడు. దింతో గ్రామం లోని పురావిధుల గుండా మండల విద్యాధికారి పాఠశాల ప్రధాన ఉ పాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ లో ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుండి 41 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 41 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు 07మంది విద్యార్థులు 500 మార్కుల పైన అత్యుత్తమ ఫలితాలు , 100 శాతం ఉత్తీర్ణత సాధించారు, 544మార్కులతో తెలుగు భీమేష్ పెబ్బేరు మండల టాపర్ మరియు స్కూల్ 1స్ టాపర్ గా నిలిచాడు,521 మార్కులతో బాలేశ్వరమ్మ 2ర్యాంక్,509 మార్కులతో ప్రేమ్ కుమార్ 3 ర్యాంక్ రావడం జరిగింది, ఈ ప్రభంజనం సృష్టించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ అధికారి జయ రాములు ఈ ఫలితాల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు వర్షం వ్యక్తం చేశారు.

## అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

ఊట్కూర్, ఏప్రిల్ 30 ( విజన్ ఆంధ్ర): అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ



ఇండ్లు మంజూరు చేస్తుందని లబ్ధిదారులు సకాలంలో ఇండ్లునిర్మించుకోవాలని పగిడిమారి సర్పంచ్ జాఫర్,గృహ నిర్మాణశాఖ ఏఈ ప్రేమ అన్నారు. గురువారం ఊట్కూర్ మండల పరిధిలోని పగిడిమరి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణపనులు త్వరగా పూర్తిచేస్తే గ్రామంలో నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాఘప్ప, పంచాయతీ కార్యదర్శి ఆసిఫా, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ మండల స్థాయి కన్వర్జెన్సీ సమావేశం

(బల్మూర్ )అచ్చంపేట.ఏప్రిల్ 30 (విజన్ ఆంధ్ర):ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా అచ్చంపేట నియోజకవర్గంలో బల్మూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో గురువారం బల్మూర్ రైతు వేదిక యందు మండల స్థాయి కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. బల్మూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ దమయంతి అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గర్భవతులకు బాలింతలకు 0-6 సంవత్సరాల పిల్లలందరికీ అంగన్వాడి నుంచి అందించే సేవల గురించి సిడిపిఓ వివరించి తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ కోఆర్డినేటర్ పార్వతీ కోనేరు సంస్థ కోఆర్డినేటర్ సైదులు అంగన్వాడీ టీచర్లు బాలింతలు తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులు తమ పిల్లలను పభుత్వ పాఠశాలలోనే చదివించాలి



గోపాల్ పేట విజన్ ఆంధ్ర ఏప్రిల్ 30:ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ మెరుగైన మార్కులు సాధించిన జీవన్ సాయి 536, గురు రాఘవేంద్ర 519 బుద్దారం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నా భారతి 518 మార్కులు పోల్కపాడులో ప్రభుత్వ పాఠశాలలో మౌనిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థులను అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్, పోల్కపాడు సర్పంచ్ బంగారయ్య సన్మానించారు. సతీష్ యాదవ్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులు తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లలో కాకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలనన్నారు. ప్రభుత్వ పాఠశాలో నాణ్యవంతమైన టీచర్లు ఉంటారు,విద్యార్థులు డబ్బులు లేకుండా పాస్ అవుతున్నారు. ప్రైవేట్ స్కూళ్లలో లక్షలు పెట్టి అన్యాయం అవుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాదులో చదివించేవారు ఆలోచించి వనపర్తి లోనే చదివించాలని మేము విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.కార్యక్రమంలో కౌన్సిలర్ భర్త శ్రీనివాసులు, బీఎస్పీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మై బూస్, టిడిపి నాయకులు కొత్తగొల్ల శంకర్, సుంద రామస్వామి, ఖాజా ఉపాధ్యాయులు గోపాలకృష్ణ, రవీందర్ గౌడ్, నరేష్,గురు రాజు యాదవ్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి లో విద్యార్థులను అభినందించిన

- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



వనపర్తి రూరల్ విజన్ ఆంధ్ర ఏప్రిల్ 30:పదో తరగతి ఫలితాలలో వనపర్తి పట్టణంలోని పలు విద్యాసంస్థల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభినందించారు. అనుస్ అకాడమీలో చదువుతున్న టిఆర్ఎస్వి నాయకులు భాగ్యరాజ్ కుమార్తె అక్షర 547/600 మార్కులు సాధించి మంచి ప్రతిభ కనబరిచింది. వనపర్తి టౌన్ ఫస్ట్‌గా, జిల్లా సెకండ్‌గా డా. సీ.వి. రామన్ టాలెంట్ స్కూల్ విద్యార్థిని . సంజన 582/600 మార్కులతో అద్భుత ఫలితం సాధించింది. సీ.వి. రామన్ టాలెంట్ స్కూల్ చెందిన విద్యార్థిని మదిహ 564/600 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహమే విజయాలకు కారణమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, ప్రేమ్ నాథ్ ంరెడ్డి, నాగన్న యాదవ్, నరసింహ,కౌన్సిలర్ శ్రీకర్ గౌడ్, సుబ్బు నందిమల్ల, సయ్యద్ జమీల్, అలీమ్, వంశీ, కుమార్, సంతోష్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు



ఘనంగా భరత్ -- నవ్యా రెడ్డి వివాహం

## విద్యార్థులుచిన్నతనంనుండి ఉన్నత లక్ష్యంతోముందుకు సాగాలి.


- తపస్ జిల్లా సమన్వయకర్త నర్సింగప్ప.



ఊట్కూర్, ఏప్రిల్ 30 ( విజన్ ఆంధ్ర) విద్యార్థులు చిన్నతనం నుండి ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగితే ఉజ్వల భవిష్యత్తు సాధించవచ్చని నారాయణపేట జిల్లా తపస్ సమన్వయకర్త దుంప నర్సింగప్పఅన్నారు. గురువారం ఊట్కూర్ మండలంలో ఎస్ఎస్,సి టాపర్లుగా నిర్మించిన విద్యార్థులను తపస్ ఆధ్వర్యంలో ఘనంగా సంబంధించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండల ఫస్ట్ ర్యాంక్ సాధించిన పి పూజ 568జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నపోర్ల పాఠశాల,జి మహేష్ 556 జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఊట్కూర్ సాధించారని అన్నారు. విద్యార్థులు రానున్న రోజుల్లో మంచిగా రానిచ్చే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆడపిల్లలను చిన్న వయసులోనే వివాహాలు చేయకుండా ప్రోత్సహిస్తే వారు మెరుగైన ఫలితాలు సాధిస్తారని అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని చదువుతే రానున్న రోజుల్లో విద్యార్థుల జీవితాలు బంగారుమయంగా మారుతాయని అన్నారు.పదవ తరగతి పూర్తయిన తర్వాత నచ్చిన కోర్సులు ఎంచుకొని జీవితంలో రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తపస్ కార్యదర్శి గోపాల్, కోశాధికారి రమేష్, తపస్సు నాయకులు తిరుపతి నాయక్, ప్రదీప్ యాదవ్, బన్నేష్, పృథ్వీరాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు శ్రీ వాణి హై స్కూల్ విద్యార్థులను

అభినందించిన పాఠశాల అడ్వైజర్, ప్రిన్సిపాల్ టి.జే.విశ్వేశ్వర్



వనపర్తి విజన్ ఆంధ్ర ఏప్రిల్ 30:తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పాఠశాల నుంచి పరీక్షకు హాజరైన అందరూ విద్యార్థులు 70 మంది, వంద శాతం ఉత్తీర్ణతతో అత్యుత్తమ మార్కులతో శ్రీ వాణి హై స్కూల్ ఆత్మకూరు విద్యార్థులు విజయం సాధించారాని పేర్కొన్నారు. 2026 పదవ తరగతి ఫలితాలలో 579/600,575/600,572/600 మార్కులతో విజయకేతనం ఎగురవేశారనీ ప్రిన్సిపాల్ సంతోషం వ్యక్తం చేశారు..ఘన విజయం సాధించిన మెరిసిన శ్రీ వాణి హై స్కూల్ ఆణిముత్యాలు.సి.దీప్తి తండ్రి సి.వెంకటన్న 579 / 600 మార్కులు,ఎస్.కె.బోజుడు తండ్రి ఎస్.కె.మహేష్- 575 / 600 మార్కులు,బి.అనూకి తండ్రి బి.సురేష్ కుమార్ – 572/ 600 మార్కులు, దీపిక 561,వైభవ సిరి 560,సుమయ 558,నిహారిక 555, కే.సాత్విక్ 554,జి.శ్రుతి 553 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు వారిని అభినందిస్తూ విద్యార్థులను సన్మానించి వారికి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల అడ్వైజర్ టి.జే విశ్వేశ్వర్ మరియు ప్రిన్సిపల్ గంగాధర్,లత పాఠశాల ఉపాధ్యాయులు తెలుగు తిరుమలేష్,నజీమ్, చైతన్య నాగలక్ష్మి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అడ్వైజర్ ప్రిన్సిపాల్ టి.జే విశ్వేశ్వర్ మాట్లాడుతూ 500కు పైగా 36మంది,400 పైగా 34 మంది విద్యార్థులకు అత్యుత్తమ మార్కులు రావడం జరిగింది. గతంలో కంటే ఇప్పుడు ఎక్కువ మార్కులు వచ్చినందుకు చాలా ఆనందదాయకంగా ఉంది అని వారు తెలియజేశారు.ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన పాఠశాల విద్యార్థులకు,సహకరించిన తల్లిదండ్రులకు, జ్ఞానాన్ని అందించిన ఉపాధ్యాయులకు హృదయ పూర్వక అభినందనలు తెలియచేసిన పాఠశాల ప్రిన్సిపాల్.ఈ సంవత్సరం ఐఐటి,నీట్ ఫౌండేషన్ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని వారు తెలియజేశారు.

మహబూబ్‌నగర్‌లో

## శ్రీ చైతన్య బ్రాంచ్-3 ఘన విజయం



మహబూబ్‌నగర్, అర్బన్ ఏప్రిల్ 30 (విజన్ ఆంధ్ర) తెలంగాణ పదో తరగతి ఫలితాల్లో మహబూబ్‌నగర్‌లోని శ్రీ చైతన్య స్కూల్ (బ్రాంచ్–3) విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఘన విజయం సాధించారు. కేవలం టాపర్లను మాత్రమే కాకుండా, మొత్తం పాఠశాల సగటు మార్కుల్లో కూడా అగ్రస్థానంలో నిలిచి, ఉమ్మడి జిల్లాలోనే అత్యుత్తమ సగటు సాధించిన పాఠశాలగా రికార్డు సృష్టించింది.ఈ ఫలితాల్లో బి. వరుణ్ తేజ్ గౌడ్ 592 మార్కులతో జిల్లా టాపర్‌గా నిలవగా, మరో నలుగురు విద్యార్థులు 589 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. పాఠశాల మొత్తం సగటు 558 మార్కులు రావడం విశేషం.మొత్తం 125 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 109 మంది 500కు పైగా మార్కులు సాధించడం పాఠశాల సమగ్ర ప్రతిభను స్పష్టంగా చూపిస్తోంది.ఈ విజయంపై పాఠశాల యాజమాన్యం ఆనందం వ్యక్తం చేసస్తూ, ప్రతి విద్యార్థి మంచి మార్కులు సాధించేలా ప్రణాళికాబద్ధంగా బోధన అందించామని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కృషి వల్లే ఈ విజయాన్ని సాధించగలిగామని పేర్కొన్నారు.ఈ అద్భుత ఫలితాలపై జిల్లా వ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు అభినందనలు అందుతున్నాయి

## పదవి విరమణ ప్రభుత్వ ఉద్యోగానికే తప్ప ప్రజాసేవకు కాదు!

– జిల్లా వైద్యాధికారి రమేష్



కొల్లాపూర్ ఏప్రిల్ 30 : (విజన్ ఆంధ్ర) పదవి విరమణ ప్రభుత్వ ఉద్యోగానికి తప్ప, ప్రజాసేవకు కాదని జిల్లా వైద్యాధికారి రమేష్ అన్నారు. గురువారం పెంట్లవెల్లి పీహెచ్సీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తోటి సిబ్బంది ఏర్పాటుచేసిన సి హెచ్ ఓ గా విధులు నిర్వహించిన సంపూర్ణమ్మ ఆనందం గారి పదవి విరమణ సన్మాన సభకు డిఎంహెచ్ఓ రమేష్ కుమార్ నాయక్ ,గ్రామ సర్పంచ్ ప్రజా ప్రతినిధులు కుటుంబ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పెంట్లవెల్లి పీహెచ్సీ వైద్య సిబ్బంది కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మే 1న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మెగా జాబ్ మేళా.

వనపర్తి విజన్ ఆంధ్ర బ్యూరో ఏప్రిల్ 30: పదవ తరగతి పెయిల్ అయిన విద్యార్థుల బి.టెక్.,ఫార్మా,ఇంటర్,డిగ్రీ,పి.జి.చదివిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యువత మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు

**పదివేల మంది నిరుద్యోగ యువత పాల్గొనే అవకాశం**

మెగా జాబ్ మేళాలో పాల్గొననున్న మంత్రులు శ్రీధర్ బాబు జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర యువజన, క్రీడల శాఖ,పరిశ్రమలు,ఐ.టి.మంత్రిత్వశాఖల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం లో మొట్ట మొదటి సారిగా మెగా జాబ్ మేళాను మే 1వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శిల్పారామంలో నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్ నేడొక ప్రకటనలో తెలిపారు. మే 1న నిర్వహించబోయే జాబ్ మేళా, తెలంగాణలోనే తొలి మెగా జాబ్ మేళా అని తెలిపారు.మెగా జాబ్ మేళాలో సుమారు 100 ఐ టి., నాన్ ఐ.టి.,ఫార్మా ,ఇతర కంపెనీలు పాల్గొని విద్య,అర్హతలు ననుసరించి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తారని,అదే రోజు సాయంత్రం ఎంపికైన అభ్యర్థులకు నియామక ఆఫర్ లెటర్ లు అంద చేస్తారని తెలిపారు10 వ తరగతి పెయిల్ అయిన విద్యార్థుల నుండి బి.టెక్.,ఫార్మా,ఇంటర్,డిగ్రీ,పి.జి.చదివిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యువత మెగా జాబ్ మేళా లో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇందులో 37 స్థానిక కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు.అభ్యర్థులు కోడ్ ద్వారా మొబైల్ నుండి రిజిస్ట్రేషన్ చేసుకొని నేరుగా పాల్గొన వచ్చని తెలిపారు.శిల్పారామంలో 30 రిజిస్ట్రేషన్ డెస్క్ లు ఏర్పాటు చేస్తున్నట్లు,రిజిస్ట్రేషన్ డెస్క్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ చేసుకొని అభ్యర్థులు వారి విద్యా అర్హతలు బట్టి ఏర్పాటు చేసిన 100 కంపెనీల లో స్టాల్ లలో వారికి ఇష్టమైన కంపెనీ లో ఇంటర్వ్యూ కు హాజరు కావచ్చని తెలిపారు. కంపెనీలు స్టాల్ నెంబర్ లు కేటాయించి వాటి వివరాలు ప్లెక్సీ ప్రదర్శించటం జరుగుతుందని తెలిపారు.ఎంపికైన అభ్యర్థులకు అదే రోజున నియామక ఆఫర్ లెటర్ అందచేయడం జరుగుతుందని తెలిపారు.